క్లుప్తంగా

శనీశ్వరస్వామికి తైలాభిషేకం


ప్రత్యేక అలంకరణలో శనీశ్వరస్వామి

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరస్వామికి శనివారం శాస్త్రోక్తంగా తైలాభిషేకం చేశారు. అనంతరం విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. పాలక మండలి సభ్యులు, ఆలయ అధికారులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆదిశంకరాచార్యులకు పూజలు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో బ్రహ్మ గుడి వద్ద ఆదివారం ఆదిశంకరాచార్యులుకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఈవో ఎస్వీ నాగేశ్వరరావు తెలిపారు. భక్తులు పూజల్లో పాల్గొనాలని కోరారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించండి


అంజిమేడులో ప్రచారం చేస్తున్న సర్పంచ్ మోహన్‌రెడ్డి, నాయకులు


ఏర్పేడు: మండలంలోని పలు గ్రామాల్లో శనివారం సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు కోరారు. వారు శనివారం ఇంటింటా ప్రచారం చేశారు. అంజిమేడులో సర్పంచ్ తాతేకాల్వ మోహన్‌రెడ్డి, లోకనాథరెడ్డి, భాస్కర్‌రెడ్డి, మేర్లపాకలో సర్పంచ్ గంగాధరం, ఎంపీటీసీ భరత్‌కుమార్, ఏర్పేడులో సర్పంచ్ నల్లపాలెం శివయ్య, పెనుమల్లంలో రాజశేఖర్‌రెడ్డి, పెన్నగడంలో శ్రీధర్, చింతలపాలెంలో సర్పంచ్ బాలప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై రెండుసార్లు బటన్ నొక్కి ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్‌రెడ్డి, తిరుపతి ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో శంకర్‌రెడ్డి, కాపిరెడ్డి సుబ్బరామిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటనారాయణరెడ్డి, చెంగారెడ్డి, గున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ర్యాలీలో తమ్ముళ్ల బాహాబాహీ


టీడీపీ నాయకులు పంచిన ఓటరు స్లిప్పులు

శ్రీకాళహస్తి: ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు శనివారం సాయంత్రం తెలుగు తమ్ముళ్లు శ్రీకాళహస్తి పట్టణంలో చేపట్టిన ర్యాలీలో బాహాబాహీకి దిగారు. ఏపీ సీడ్స్ కూడలి నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు టీడీపీ శ్రేణులు స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. ఇందులో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు, బీజేపీ నేత కోలా ఆనంద్ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ పెండ్లి మండపం వద్దకు చేరుకోగా, అక్కడ ఉన్న బొజ్జల సుధీర్‌రెడ్డి పీఏ శ్రీనివాసులుపై పట్టణ టీడీపీ ముఖ్య నాయకుడు కాసరం రమేష్ దాడి చేశాడు. ఈ హఠాత్పరిణామానికి జడిసిన తమ్ముళ్లు పరుగులు తీశారు. ఈ దృశ్యాలను వీడియో తీసిన కొందరు విలేకర్లను సైతం టీడీపీ నాయకులు బెదిరించి బలవంతంగా సెల్‌ఫోన్లు లాక్కుని వీడియోలు డిలీట్ చేసినట్లు తెలుస్తోంది. సదరు విలేకర్లు సైతం ఫోన్లు స్విచ్ ఆఫ్ చేశారు. అంతే కాకుండా శ్రీకాళహస్తి పట్టణంలో టీడీపీ నాయకులు పార్టీ సూపర్ సిక్స్ పథకాల వివరాలతో ముందుగానే స్లిప్పులు పంపిణీ చేసి 21, 22 వార్డులకు సంబంధించిన కొందరు మహిళలు టీడీపీ కార్యాలయం వద్దకు చేరుకుని కార్యాలయంలో ఉన్న నాయకులను తమకు డబ్బులెందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. దీంతో వారు సమాధానం చెప్పకపోవడంతో శాపనార్థాలు పెట్టుకుంటూ అక్కడి నుంచి తిరుగుముఖం పట్టారు.

తీరిన తాగునీటి సమస్య


బోరు నుంచి వస్తున్న నీరు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని పల్లమాల పంచాయతీ పచ్చాలమ్మ కాలనీలో తాగునీటిని సమస్యను సర్పంచ్ జొన్నల రమణమ్మ, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్నల గోపాల్‌రెడ్డి పరిష్కరించారు. మూడేళ్లుగా కాలనీలో తాగునీటి సమస్యతో కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. మూడు బోట్ల బోరు వేసినా నీరు సరిగ్గా రాకపోవడంతో నీటి కోసం నానా అవస్థలు పడ్డారు. దీనిపై స్పందించిన సర్పంచ్ జొన్నల రమణమ్మ, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్నలగోపాల్ రెడ్డి బోరు తవ్వించారు. ఆ బోరులో రెండు ఇంచ్ల నీరు రావడంతో మోటారు అమర్చి, పైపులైన్ వేసి నీటిని కాలనీకి తరలించారు. దీంతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

మేలు చేసిన వైఎస్సార్ సీపీని ఆదరించండి

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బియ్యపు మధుసూదన్‌రెడ్డి
- శ్రీకాళహస్తి పట్టణంలో విస్తృత ప్రచారం



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, శ్రీకాళహస్తిలో చేపట్టిన ప్రచార ర్యాలీలో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

శ్రీకాళహస్తి: అన్ని వర్గాల వారికి మేలు చేసిన వైఎస్సార్ సీపీని మరోసారి ఆదరించాలని ఆ పార్టీ శ్రీకాళహస్తి ఎమ్మెల్యే అభ్యర్థి బియ్యపు మధుసూదన్‌రెడ్డి, శ్రీకాళహస్తీశ్వరాలయ పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు కోరారు. వారు శనివారం శ్రీకాళహస్తి పట్టణంలో విస్తృతంగా ప్రచారం చేశారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాతబస్టాండు, వైఎస్ఆర్ సర్కిల్, పెండ్లి మండపం, భేరివారి మండపం తదితర ప్రాంతాల్లో ప్రచారం చేశారు. బియ్యపు మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ తాను పక్కా లోకల్ అని, ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి బెంగళూరులో వ్యాపారాల కోసం వెళ్లానని తెలిపారు. తనకు ఇక్కడే ఇల్లు వుందన్నారు. బొజ్జల సుధీర్‌రెడ్డి గోవా, హైదరాబాద్‌లో ఇళ్లు కట్టుకున్నాడని తెలిపారు. యువత సరదా కోసం వెళతారని బొజ్జల సుధీర్‌రెడ్డి ఏకంగా గోవాలోనే ఇల్లు కట్టుకున్నారంటే ఏమి రాచకార్యాలు వెలగబెడుతున్నాడో అర్థమవుతుందన్నారు. తాము చేసేదే చెబుతామన్నారు. బొజ్జల సుధీర్‌రెడ్డి ఎన్నికల తరువాత టీడీపీ నాయకులను సైతం నట్టేట ముంచేసి వెళ్లిపోతాడని పేర్కొన్నారు. ప్రజలు ఆలోచించి అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించే తనకు ఓటు వేయాలని కోరారు. బొజ్జల సుధీర్‌రెడ్డికి ఓటు వేస్తే ఏదైనా పని కావాలంటే గోవాకో, హైదరాబాద్‌కో వెళ్లాల్సి ఉంటుందన్నారు. ఆయన ఎర్రచందనం, ఇసుక మాఫియా ద్వారా సంపాదించిన డబ్బుతో హైదరాబాద్, గోవాలో ఇళ్లు కట్టుకుని ఎంజాయ్ చేస్తున్నాడని, శ్రీకాళహస్తిలో చెప్పుకోవడానికి వారికి ఏమీ లేదన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి ఇక్కడే ఉన్నానని, కరోనా కష్టకాలంలో ప్రజలకు ఎంతో సేవ చేశానని గుర్తుచేశారు. ఏ సమస్య వచ్చినా తనకు ఫోన్ చేస్తే వెంటనే పరిష్కరిస్తూ వచ్చానని వివరించారు. తన బిడ్డను బెంగళూరులో చదివించానని, ఇక్కడే ఉండి ప్రజాసేవ చేస్తోందన్నారు. బొజ్జల కుటుంబం హైదరాబాద్‌లో ఉంటూ ఎన్నికలప్పుడు మాత్రమే ఇక్కడికి వస్తున్నారని ఆరోపించారు. అనంతరం అంజూరు తారక శ్రీనివాసులు బియ్యపు మధుసూదన్‌రెడ్డికి శ్రీకృష్ణదేవరాయుల కిరీటం, ఖడ్గం అందజేశారు.

మీతోనే ఉంటాడు.. ఆదరించండి

ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరి ఆధ్వర్యంలో బియ్యపు శ్రీవాణిరెడ్డి 1వ వార్డు నుంచి 10వ వార్డు వరకు ప్రచారం చేశారు. ఆమె మాట్లాడుతూ తన భర్తకు మరోసారి అవకాశం ఇవ్వాలని, సేవకుడిగా ఉంటాడని పేర్కొన్నారు. బొజ్జల కుటుంబం లాగా ఎన్నికల ఆరునెలల ముందు తన భర్త రాలేదని, ఐదేళ్లుగా ఇక్కడే ఉంటూ ప్రజలతో మమేకమయ్యాడన్నారు. కరోనా కష్టకాలంలో తమ కుటుంబం ఇబ్బందులు పడ్డా ప్రజాసేవ మాత్రం ఆపలేదన్నారు. కార్యక్రమంలో చందర్‌రాజు, గుమ్మడి బాలకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల యుద్ధానికి సిద్ధం

28 వార్డు మిట్టకండ్రిగ నుంచి స్వర్ణముఖి వంతెన వరకు ఎమ్మెల్యే కుమార్తె పవిత్రారెడ్డి ప్రచారం చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మధు, జయదేవన్‌గిరి, దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. జగనన్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేర్చామని, సోమవారం జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు ఎంపీగా గురుమూర్తి, ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యేతో కలిసి రోడ్‌షోలో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాలో మిద్దెల హరి, గుమ్మడి బాలకృష్ణయ్య, లోకేష్‌యాదవ్, షేక్ సిరాజ్‌బాషా, చక్రాల ఉష, నాని, జయగోపాల్, గోరా, ఫజల్, కంఠా ఉదయ్, పఠాన్ ఫరీద్, శరవణ, చందర్‌రాజు, హరినాయుడు, గరికపాటి చంద్ర, శివకుమార్‌యాదవ్, పెరుమాళ్, ఆటో హమీద్, శ్రీవారి సురేష్, నందా, సాగిరాబీ, రుష్యేంద్రమణి, షర్మిల టాగూర్, ప్రమీలమ్మ, కల్యాణి, దీపిక, జయశ్రీ, పాండు, జగదీశ్వరయ్య, కృష్ణ, శంకర్, జిలానీ, అమాన్, మునిరెడ్డి, సురేష్, యానాదయ్య, బాబు, శ్రీనివాస్‌రెడ్డి, గిరి గౌడ్, పసల సురేష్ పాల్గొన్నారు.


ప్రచారంలో పాల్గొన్న బియ్యపు పవిత్రారెడ్డి, మిద్దెల హరి


మాట్లాడుతున్న బియ్యపు శ్రీవాణిరెడ్డి

వైఎస్సార్‌సీపీ విజయం ఖాయం


ఆరె గ్రామంలో రాజేష్‌ను సత్కరిస్తున్న స్థానిక ప్రజలు

- ఎన్నికల ప్రచారంలో రాజేష్‌కు జన నీరాజనం
- ఎమ్మెల్యే అభ్యర్థి రాజేష్ విజయానికి సత్యవేడు ప్రజలు మద్దతు
- కేవీబీపురం మండలంలో ప్రచారం ముగించిన రాజేష్

వరదయ్యపాళెం (కేవీబీపురం): సత్యవేడు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ విజయం ఖాయమైందని, అందుకు నిదర్శనం నియోజకవ్యాప్తంగా జరిగిన వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారంలో ఆయనకు లభించిన అపూర్వ ప్రజా మద్దతే. ఎన్నికలకు తక్కువ సమయంలో రాజేష్ ఎమ్మెల్యే అభ్యర్థిత్వాన్ని సత్యవేడు నియోజకవర్గానికి పార్టీ అధిష్టానం ప్రకటించినప్పటికీ ఆయనకు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున మద్దతు పలికారు. గత 50 రోజులుగా నియోజకవర్గ ప్రజలతో మమేకమై నిత్యం ప్రజల్లోనే ఉండడం, ప్రణాళికబద్ధంగా ఎన్నికల ప్రచారంలో సైతం దూసుకుపోయి ప్రజల మద్దతు కూడగట్టడంలో ముందున్నారు. దీంతో 7 మండలాల్లో ఎన్నికల ప్రచారాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. ప్రచారంలో ఆయనకు గ్రామగ్రామాన అభిమానం వెల్లువెత్తింది. పార్టీ శ్రేణులు సైతం సమన్వయంతో రాజేష్ అభ్యర్థిత్వాన్ని నియోజకవర్గంలో బలపరిచారు. దీంతో ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల ఓటింగ్‌లో నియోజకవర్గ ప్రజలు రాజేష్ వైపు మొగ్గు చూపేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు ప్రజల్లో సర్వత్రా చర్చించుకుంటున్నారు.

ప్రజల ఆదరణ వెలకట్టలేనిది

గ్రామాల్లో తాను పర్యటించినప్పుడు నియోజకవర్గ ప్రజలు చూపిన ఆదరణ వెలకట్టలేనిదని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ అన్నారు. వారి ఆదరణ చూస్తే సత్యవేడు నియోజకవర్గంలో ఫ్యాను ప్రభంజనం ఏకపక్షం కానుందని అన్నారు. శనివారం నియోజకవర్గంలోని కేవీబీపురం మండలంలో విస్తృతంగా పర్యటించి, ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆరె, వగత్తూరు, రాయపేడు, ఓళ్లూరు, పాతపాళెం గ్రామాల్లో ఇంటింటా ప్రజలతో మమేకమై వైఎస్సార్‌సీపీకి మద్దతు పలకాలని కోరారు. అలాగే కేవీబీపురం మండల కేంద్రంలో నిర్వహించిన ర్యాలీకి పెద్దఎత్తున మహిళలు పాల్గొని, మద్దతు పలికారు. తామంతా జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు జై జగన్ నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ సత్యవేడు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతానని తెలిపారు. సంక్షేమ పథకాలు అందుకున్న ప్రతి కుటుంబం రానున్న ఎన్నికల్లో జగనన్నకు అండగా నిలుస్తుందన్నారు. ఎన్నికల రోజు ప్రతి ఓటరు ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకుని, ఎమ్మెల్యేగా తనని, ఎంపీ అభ్యర్థి గురుమూర్తిని భారీ మెజారిటీతో గెలిపించి, జగనన్నకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ గవర్ల కృష్ణయ్య, ఎంపీపీ మునిలక్ష్మి, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ డైరెక్టర్ ధనంజయరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు మునెమ్మ సుబ్బయ్య, తిరుపతి జిల్లా మహిళా కన్వీనర్ బొర్రా మాధవి రెడ్డి, సీనియర్ నాయకులు లాల్ బాబు యాదవ్, సింగిల్ విండో చైర్మన్ వెంకటరత్నం, జేసీఎస్ కన్వీనర్ శాస్త్రిరాజు, ఎంపీటీసీ సభ్యుడు మోహన్ నాయుడు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు డేవిడ్, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ అరుణ్‌కుమార్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు రామ్మోహన్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసినట్టు ఆర్డీవో రవిశంకర్‌రెడ్డి తెలిపారు. ఆయన శనివారం డీఎస్పీ ఉమామహేశ్వర్‌రెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలో 2,48,536 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. 293 పోలింగ్ బూత్‌లు ఏర్పాటుచేశామన్నారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో 80 సమస్యాత్మక పోలింగ్ బూత్‌లను గుర్తించామని, అక్కడ కేంద్ర బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. బూతుల వద్ద 200 మీటర్ల వరకు గుంపులుగా ఉండకుండా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. అలాగే 144 సెక్షన్ అమలుచేస్తున్నట్టు పేర్కొన్నారు. ఓటువేసే వ్యక్తిని మాత్రమే పోలింగ్ కేంద్రంలోకి అనుమతిస్తామన్నారు. సోమవారం ఉదయం 5.30 గంటలకు ఏజెంట్లు, అధికారుల మధ్య మాక్ పోలింగ్ ప్రారంభమవుతుందన్నారు. అనంతరం 7 గంటల నుంచి ప్రజలు ఓట్లు వేయవచ్చన్నారు. సాయంత్రం ఆరు గంటల వరకు పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలో ఉన్న వారికి ఎంత సమయమైనా ఓటు వేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. సరావుతో కలసి ఎన్నికల ఏర్పాట్లు, భద్రతా పరంగా తీసుకున్న చర్యలపై మీడియా సమావేశంలో వివరించారు. నియోజకర్గంలోని 279 పోలింగ్ కేంద్రాల్లో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలతో కలసి 1100 సిబ్బందిని నియమించామన్నారు. దీనితో పాటు 139 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, 115 పోలింగ్ కేంద్రాల్లో వీడియోగ్రాఫ్ చిత్రీకరణ ఉంటుందన్నారు. 72 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించామన్నారు. ఓటు వేసే అభ్యర్థులు స్లిపులతో పాటు ఎన్నికల సంఘం సూచించిన గుర్తింపు కార్డు తీసుకెళ్లాలని తెలిపారు. పోలింగ్ కేంద్రం నుంచి 100 మీటర్లు వరకు ఓటర్లు తప్ప ఇతరులు రాకూడదన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులకు అనుమతి ఉందన్నారు. ఈవీఎం మిషన్లు, పోలింగ్ సిబ్బందిని 12వ తేదీ మధ్యాహ్నానికే కేంద్రాల వద్దకు పంపుతామన్నారు. పోలింగ్ జరిగే రోజున 144 సెక్షన్ అమలులో ఉంటుదన్నారు. భద్రతాపరంగా 500 మంది సిబ్బందిని నియమించారు. ఒక డీఎస్పీ, నలుగురు సీఐలు, 17 మంది ఎస్ఐలు, 450 మంది పోలీస్ సిబ్బందితో పాటు బీఎస్సీ ప్రత్యేక దళాలు బందోబస్తు నిర్వహిస్తున్నారన్నారు. నియోజకవర్గ పరిధిలో 72 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు పోలీస్ బందోబస్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎన్నికల అధికారి రామాంజనేయులు, సీఐ దివాకర్‌రెడ్డి, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎంఈఓ కే.రవి, ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు వేయండి

సత్యవేడు: సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓట్లు వేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి నరసింహులు తెలిపారు. శనివారం అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాల ప్రాంగణంలో పుత్తూరు డీఎస్పీ శ్రీనివా

ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

శ్రీకాళహస్తి: పట్టణంలోని ఆర్యవైశ్యుల సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఆయన శనివారం శ్రీకాళహస్తీశ్వరాలయ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులుతో కలిసి పట్టణంలోని ఉప్పు వీధిలో ఉన్న కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణంలో వ్యాపారులను నాయకులు 30 ఏళ్లు ఎలా ఇబ్బంది పెట్టారో అందరికీ తెలుసన్నారు. తన హయాంలో ఎలాంటి ఇబ్బందీ లేకుండా వ్యాపారాలు చేసుకున్నారని, భవిష్యత్‌లో కూడా అండగా ఉంటానని పేర్కొన్నారు. పట్టణంలోని నాలుగు మాడవీధుల్లో అండర్ గ్రౌండ్ కేబుల్ సిస్టమ్, ఆధ్యాత్మిక భావన కలిగేలా వీధి దీపాలను ఏర్పాటు చేశానని తెలిపారు. శివం టు శివం రోడ్డులో పొట్టి శ్రీరాములు సర్కిల్‌ను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. మహాత్మాగాంధీ విగ్రహాన్ని పునఃనిర్మాణం చేస్తామని తెలిపారు. ఆర్యవైశ్యులకు అన్నదాన సత్రాన్ని శ్రీకాళహస్తీశ్వరాలయం తరఫున ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఎన్నడూ లేని విధంగా ఆర్యవైశ్యులకు పాలక మండలి బోర్డు మెంబర్‌గా, ప్రత్యేక ఆహ్వానితులుగా స్థానం కల్పించినట్లు తెలిపారు. మరొకసారి తనను గెలిపించాలని కోరారు. అనంతరం పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి విజయానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాము గుప్తా, కొత్త సురేష్‌బాబు, మధుసూదన్‌రావు, సుబ్బారావు, జనార్ధనరావు, చంద్ర, గంగిశెట్టి మోహన బాలాజీ, శ్రీధర్‌గుప్తా, మోహన్‌రావు, బాబు, హేమంత్‌కుమార్, ప్రసన్న, సుభాషిణి, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ గెలుపు తథ్యం


రేణిగుంటలో ప్రచారం చేస్తున్న నాయకులు

రేణిగుంట : సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపు తథ్యమని వైస్ ఎంపీపీ సుజాత, రేణిగుంట ఉప సర్పంచ్ ఇర్ఫాన్ తెలిపారు. వారు శనివారం రేణిగుంట పట్టణం బుగ్గవీధిలో ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి సోమవారం జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు రెండు ఓట్లు వేసి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, తిరుపతి ఎంపీ అభ్యర్థులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, గురుమూర్తిని గెలిపించాలని కోరారు.

కండలేరులో 6.909 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో శనివారం నాటికి 6.909 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 220 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, లోలెవల్ కాలువకు 110 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ముడుపుల మూలం.. మాకొద్దిక

- అధికారుల బదిలీల నుంచి అన్ని పనులకు ముడుపులే మూలం
- అంతా తనయుడిదే పెత్తనం
- సత్యవేడు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిని చీదరించుకుంటున్న జనం

సాక్షి టాస్క్‌ఫోర్స్: ముడుపులు ముట్టజెప్పితే గానీ పనులు చేయని ఆదిమూలం మాకొద్దంటున్నారు సత్యవేడు ప్రజలు. సామాన్య జెడ్పీటీసీ మాజీ సభ్యుడిగా వైఎస్సార్‌సీపీలో చేరిన కోనేటి ఆదిమూలానికి జనం అన్నిరకాలుగా అండగా నిలవడంతో ఎమ్మెల్యేగా గెలుపొందాడు. ఐదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్న ఆయన సత్యవేడు నియోజకవర్గంలో అభివృద్ధి వైపు వెళ్లలేదు. ఎమ్మెల్యేగా అభివృద్ధి పని చేశానని చెప్పుకునేందుకు ఒక్కటీ లేదు. సీఎం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పంపిణీలో మాత్రమే పాల్గొని, ఐదేళ్ల కాలయాపన చేశారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ ఆ ప్రయత్నం చేయకపోవడం ఆయన చేతగానితనమని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. అలాంటి వ్యక్తి మళ్లీ టీడీపీలో చేరి, ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రజల్లోకి రావడంపై చీదరించుకుంటున్నారు. ఇప్పటికే ఆయన ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ప్రాంతంలో మా గ్రామాలకు రావద్దంటూ అనేక చోట్ల అడ్డుకోవడమే అందుకు నిదర్శనం.

మూలం అందుకున్న ముడుపులివే..

- తండ్రి ఎమ్మెల్యే పదవిని అడ్డుపెట్టుకుని తనయుడు పెద్దఎత్తున ముడుపులు దండుకున్నాడు. ప్రతి పనికీ ఓ రేటు నిర్ణయించుకుని పెద్దఎత్తున ముడుపులు తీసుకుని రూ.కోట్లకు పడగలెత్తాడు. ఆ ధనాన్ని ప్రతిపక్ష టీడీపీకి కొంతమేరకు ముట్ట జెప్పి ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా సీటు ఖరారు చేసుకున్నాడని సైతం చర్చించుకుంటున్నారు.
- సత్యవేడు మండలంలో ఉన్న క్వారీల నుంచి ఏడాదికి రూ.కోటి, గతంలో ఇక్కడ పనిచేసిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పోస్టింగ్‌కు రూ.20 లక్షలు, తహసీల్దార్, ఎస్ఐ స్థాయి అధికారులకు నియోజకవర్గంలో పోస్టింగ్ కల్పించాలంటే ఒక్కో అధికారి నుంచి రూ. 5 లక్షలు ముట్టజెప్పాలి.
- ఆయన తిరుగుతున్న రెండు కార్లు ఓ పారిశ్రామిక ప్రాంతం నుంచి వితరణగా వచ్చినవే.
- చిన్న పాండూరు సమీపంలోని ఓ పరిశ్రమ నుంచి గ్రావెల్ తరలింపునకు రూ.30 లక్షలు చెల్లింపులు.
- సత్యవేడు, వరదయ్యపాళెం, బీఎస్‌కండ్రిగ పోలీస్ స్టేషన్ల నుంచి నెలసరి మామూళ్లు.
- చిన్న పాండూరు సమీపంలో భూవివాదానికి సంబంధించి రూ.25 లక్షలు అందుకున్నారు.
- వరదయ్యపాళెం మండలంలో మండలస్థాయి ప్రజాప్రతినిధిగా అవకాశం కల్పించినందుకు రూ.50 లక్షల నజరానా.
- నియోజకవర్గంలోని ఓ టైర్ల పరిశ్రమలో అద్దె బస్సులు కాంట్రాక్ట్ ఇప్పించినందుకు ఏడాదికి రూ. 10 లక్షలు, నాగలాపురం మండలానికి ఇసుక తవ్వకాలకు నెలసరి మామూళ్లు రూ.లక్షల్లో పుచ్చుకున్నారు.
- సత్యవేడు మండలంలో బాలకృష్ణాపురం, శిరనంబూదూరు ప్రాంతాల్లో గ్రావెల్ క్వారీల అనుమతులకు లక్షల్లో ముడుపులు. వరదయ్యపాళెం మండలం, కంచరపాళెంలో ఓ రియల్ ఎస్టేట్ భూమి సెటిల్‌మెంట్ కోసం రూ. 20 లక్షలు.
- వరదయ్యపాళెంలో ఓ రియల్ ఎస్టేట్ వెంచర్‌కు దారి సౌకర్యం కల్పించినందుకు రూ.20 లక్షలు.
- బీఎస్‌కండ్రిగ మండలంలో భూ సమస్యల పరిష్కారం కోసం రూ.లక్షల్లో ముడుపులు.
- నాగలాపురం విద్యుత్‌శాఖ ఏడీ పోస్టింగ్‌కు రూ. 7 లక్షలు తీసుకున్నట్టు పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఫ్యాను గుర్తుకు ఓటేయండి


పిచ్చాటూరు: ముడియూరులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


బుచ్చినాయుడుకండ్రిగ: కనమనంబేడులో ప్రచారం చేస్తున్న హరనాథరెడ్డి


బుచ్చినాయుడుకండ్రిగ: కొత్తపాళెంలో ప్రచారం చేస్తున్న నాయకులు

- గ్రామాల్లో ఉధృత ప్రచారం
- సాయంత్రం 5 గంటలకు ముగిసిన ప్రచారం

పిచ్చాటూరు: ఫ్యాను గుర్తుకు ఓటేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేయాలని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఉధృతంగా ప్రచారం చేశారు. సాయంత్రం 5 గంటలకు నిబంధనల మేరకు ప్రచారాన్ని ముగించారు. మధ్యాహ్నం వైఎస్సార్ సీపీ అభ్యర్థి నూకతోటి రాజేష్ పిచ్చాటూరుకు చేరుకుని పార్టీ ముఖ్య నేతలతో ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. ఈ ప్రచారానికి ప్రజలను నుంచి విశేష స్పందన రావడంతో పాటు ప్రజలు సైతం నాయకులతో కలిసి స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొని, ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్, ఎంపీ అభ్యర్థి మద్దెల గురుమూర్తిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చలపతిరాజు, సింగిల్ విండో చైర్మన్ కేటీ హరిశ్చంద్రారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు, టౌన్ సర్పంచ్ కేజీ రోస్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాలపద్మనాభం, సర్పంచ్‌లు భూపతి, కిరణ్‌కుమార్, సతీష్, వైఎస్సార్ టీయూసీ చైర్మన్ మునిరాజరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు వేలు, శోభన్, రమేష్ రాజు, నాయకులు సుబ్రమణ్యం, మోహన్, పాండియన్, గోవిందన్, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించండి

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని పార్లపల్లి, కనమనంబేడు, కొత్తపాళెం గ్రామాల్లో శనివారం తిరుపతి ఎంపీ అభ్యర్థి మద్దిలగురుమూర్తి, సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్‌ను గెలిపించాలని నాయకులు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే వైఎస్సార్ సీపీని మరోసారి ఆదరించి, భారీ మెజారిటీతో ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్, తిరుపతి ఎంపీ అభ్యర్థి మద్దిల గురుమూర్తిని గెలిపించాలని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అవినీతి రాజ్యమేలిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ హరనాథరెడ్డి, అజయ్‌కుమార్‌రెడ్డి, ధర్మయ్య, బాబురెడ్డి, చలపతి, హరిప్రసాద్, సంజీవయ్య, తదితరులు పాల్గొన్నారు.


పిచ్చాటూరు: టీచర్స్ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


బుచ్చినాయుడుకండ్రిగ: పార్లపల్లెలో వైస్ ఎంపీపీ బాబురెడ్డి


పిచ్చాటూరు: కారూరులో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న పార్టీ శ్రేణులు